

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 08 జూన్ 2025 పేజీలు : 04


# దైవ ప్రసన్నత పొందడమే బక్రీద్ పర్వదినం ముఖ్య లక్ష్యం

- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి



మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి



ఈద్గా మైదానంలో ప్రార్థన నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు



ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

**పుట్టపర్తి (కల్చరల్) , జూన్ 07, ప్రభాతవార్త**

దైవ ప్రసన్నతను పొందడానికి ఎటువంటి త్యాగానికైనా వెనకాడకూడదనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పర్వదినం అందిస్తుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు పేర్కొన్నారు. శనివారం బక్రీద్ పర్వదిన వేడుకల సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే బక్రీద్ పండుగ ఇచ్చే సందేశమన్నారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, దైవ పరీక్షలో కట్టుకున్న భార్యను వదిలి, కన్నకొడుకు ప్రాణాలను బలిచ్చేందుకు సిద్ధపడిన ఇబ్రహీం ప్రవక్త , తన ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ ఇస్మాయిల్ ప్రవక్తల త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని ఖుర్బానీ సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు. ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లో బక్రీద్ పర్వదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పుట్టపర్తి జామియా మసీదు, గోకులం మసీదుల నుండి ముస్లిం సోదరులు ర్యాలీగా అల్లా స్తోత్రం చేసుకుంటూ ఈద్గా మైదానాలకు చేరుకొని నమాజులను ఆచరించారు. ప్రార్థనల అనంతరం ఒకరికి ఒక రాలింగనం చేసుకొని బక్రీద్ పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# అనంతపురం అర్బన్ టిడిపిలో టెన్షన్.. టెన్షన్..

- ఎమ్మెల్యే దగ్గుపాటి, సుధాకర్ నాయుడు మధ్య ముదిరిన అసంతృప్తి జ్వాలలు
- నన్ను హత్య చేసేందుకు ప్లాన్ చేశారంటున్నా సుధాకర్ నాయుడు
- గన్ లైసెన్స్ కోసమే ఈ ఆరోపణ అంటున్న ఎమ్మెల్యే దగ్గుబాటి
- తమకిచ్చిన ఫిర్యాదు మేరకు సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నామంటున్న జిల్లా ఎస్పీ జగదీష్



**అనంతపురం, జూన్ 7, ప్రభాతవార్త బ్యూరో**

ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రమైన అనంతపురం అర్బన్ టిడిపిలో రాజకీయం రసవత్తరంగా మారింది. ఇద్దరు నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి వెళ్ళాయి. మొన్న ఎన్నికల్లో ఎవరు ఊహించని విధంగా టికెట్ తెచ్చుకొని గెలుపొందిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, మరో టిడిపి నాయకుడు సుధాకర్ నాయుడు మధ్య విభేదాలు బగ్గు మంటున్నాయి. పార్టీ అధిష్టాన వర్గం ఇటీవల ఇద్దరినీ అమరావతిలో కూర్చోబెట్టుకొని సర్ది చెప్పినప్పటికీ తమకు జరుగుతున్న అన్యాయము, అభద్రతాభావం వల్ల టిడిపి నేత సుధాకర్ నాయుడు తన పట్టు వేయడం లేదు. జిల్లా పోలీస్ అధికారులను కలుస్తూ ఎమ్మెల్యే మద్దతుదారులపై ఫిర్యాదులు చేశారు. తనను చంపాలని హత్యకు కుట్రపడ్డారని, రెక్కీ కూడా నిర్వహించారని టిడిపి నేత సుధాకర్ నాయుడు చెబుతున్నారు. ఇందుకు సంబంధించి ఆధారాలు కూడా జిల్లా పోలీసు అధికారులకు సమర్పించారని చెబుతున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి , ఆయన వర్గీయులపై జిల్లా పోలీసు అధికారులకు ఏమి ఆధారాలు ఇచ్చాడు? ఇంకా ఏ విషయాలు చెప్పాడు అన్నది హాట్ టాపిక్ గా మారింది. ఎన్నికల్లోను, ఆ తర్వాత ఎమ్మెల్యే దగ్గుపాటి తో కలిసి టిడిపి నేత సుధాకర్ నాయుడు ప్రయాణం చేస్తూ వచ్చాడు. వ్యాపార లావాదేవీలు కూడా ఉన్నట్లు టిడిపి వర్గాలు చెబుతున్నాయి. మద్యం వ్యాపారంలో వచ్చిన గొడవలు, భూ వివాదాలపై ఎమ్మెల్యే వర్గీయులపై టిడిపి అధిష్టాన వర్గానికి టిడిపి నేత సుధాకర్ నాయుడు ఫిర్యాదు చేసి ఉంటాడని ఎమ్మెల్యే వర్గీయులలో అనుమా నాలు ఉన్నాయి.. ప్రధానంగా మద్యం వ్యాపారంలో ఇద్దరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరినట్లు తెలుస్తోంది.. దాదాపు అనంతపురం నగరంలో 12 మద్యం షాపులను ఎమ్మెల్యే వర్గీయులు చేజిక్కించుకున్నారు. అలాంటి షాపులకు ఒక పేరు కూడా ఆ షాపుల వద్ద మద్యం కొని పి ఆర్ కోడ్ ద్వారా అమోంట్ తెలిస్తే ఒక పేరు వస్తుంది . దీన్నిబట్టి నేతలకు ఆ షాపులతో సంబంధం ఉందా లేదా అన్నది అట్లే అర్థమవుతుంది.. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుబాటి వర్గీయులతో టిడిపి నేత సుధాకర్ నాయుడు చేసిన మద్యం వ్యాపారంలో సుధాకర్ నాయుడు సొంతంగా దాదాపు 80 లక్షలు పెట్టుబడి పెట్టినట్లు, ఇతర సన్నిహితుల ద్వారా మరికొంత మొత్తం కూడా పెట్టుబడి కింద పెట్టించినట్లు తెలుస్తోంది.. అయితే ఇందుకు సంబంధించి ఎమ్మెల్యే వర్గీయులు తమకు లెక్కలు చూపడం లేదని, ఆదాయాన్ని పంచడం లేదని సుధాకర్ నాయుడు తన సన్నిహితుల వద్ద చెబుతున్నట్లు తెలిసింది. ఇదే సమయంలో మద్యం వ్యాపారంలో పెద్దగా లాభాలు రావడం లేదని, షాపుల నిర్వహణ కష్టంగా ఉందని , అందులో భాగంగా ఎమ్మెల్యే వర్గీయులు లాభాలను పంచకపోయి ఉండొచ్చు అని కూడా కొందరు అభిప్రాయపడ్డారు. మద్యం వ్యాపారం సంబంధించి నిర్వాహకులు నోరు విప్పితే తప్ప వాస్తవ విషయాలు బహిర్గతం కావు.. ఏది ఏమైనా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాదు, టిడిపి నేత సుధాకర్ నాయుడు మధ్య మధ్య విభేదాలు నెలకొనడం ఆ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకుల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రధానంగా తనను హత్య చేసేందుకు కుట్రపడినారని, రెక్కీ కూడా నిర్వహించారని టిడిపి నేత సుధాకర్ నాయుడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం, ఈ విషయంలో అనంతపురం డిఎస్పి శ్రీనివాసరావును విచారణ అధికారిగా నియమించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా శనివారం రోజు వేర్వేరుగా ఎమ్మెల్యే దగ్గుపాటి, టిడిపి నేత సుధాకర్ నాయుడు ఒక ఎలక్ట్రానిక్ మీడియా ప్రతిదీ ప్రతినిధులతో మాట్లాడిన విషయాన్ని పరిశీలిస్తే ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకుంది. నాకు, సుధాకర్ నాయుడు మధ్య విభేదాలే లేవని ఎమ్మెల్యే దగ్గుబాటి చెప్పగా మా మధ్య విభేదాలు వచ్చాయని టిడిపి నేత కొండవీటి సుధాకర్ నాయుడు చెప్పడం గమనించదగ్గ విషయం. ఈ సందర్భంగా కొండవీటి సుధాకర్ నాయుడు తను కలిసిన కొందరు మీడియా వారితో మాట్లాడుతూ తనను హత్య చేసేందుకు కుట్ర పనిని మాట వాస్తవమేనని, జిల్లా ఎస్పీని కలిసి వివరాలు తెలియజేశారని చెప్పారు. కొంతమంది కూర్చుని హత్యకు ప్లాన్ చేశారని, రెక్కీ కూడా నిర్వహించారని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో టికెట్ కోసం తాము కూడా ప్రయత్నించినప్పటికీ, పార్టీ అధిష్టాన వర్గం నిర్ణయించిన అభ్యర్థి విజయం కోసం కష్టపడి పనిచేశారని, ఇప్పుడు మా మధ్య విభేదాలు వచ్చిన మాట వాస్తవమే అన్నారు. కాగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఒక ఎలక్ట్రానిక్ మీడియా తో మాట్లాడుతూ టిడిపి నేత సుధాకర్ నాయుడు తో నాకు ఎలాంటి విభేదాలు లేవని, నాకు మంచి మిత్రుడు అని, ఎన్నికల్లో నా విజయం కోసం పనిచేశారని వెల్లడించారు .. కేవలం గన్ లైసెన్స్ కోసమే సుధాకర్ నాయుడు ఆరోపణ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నా అనుచరులు గాని, నా సమీప బంధువులు ఎవరు బెదిరించడం లాంటి చర్యలకు పాల్పడలేదని, చట్టం ప్రకారం ఏలాంటి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి కూడా చెప్పినట్లు ఆయన వెల్లడించారు.. ఇది ఇలా ఉండగా జిల్లా ఎస్పీ జగదీష్ ఈ విషయంపై స్పందిస్తూ టిడిపి నేత సుధాకర్ నాయుడు చేసిన ఫిర్యాదు మేరకు పూర్తిస్థాయిలో విజయాలను జరిపిస్తున్నామని, నిజా నిజాలు ఏంటన్నది విచారణలో తేలుతాయన్నారు..






## మైనర్ బాలికపై ఏడాదిగా 14 మంది అతి కిరాతకంగా

# లైంగిక దాడి చేస్తుంటే ఎందుకు బయటకు రాలేదు..!

- ఈ ఘటనపై జిల్లాలో ఇద్దరు దళిత ఎంఎల్ఏలు, ఇతర నాయకులు ఎందుకు స్పందించలేదు
- రామగిరి ఎస్ఐ సుధాకర్‌యాదవ్‌కు ఈ ఘటన తెలీకుండా ఉంటుందా..!
- రాప్తాడు మాజి ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, జూన్ 7 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం ఓ గ్రామంలో మైనర్ బాలికపై జరిగిన ఘటన చూస్తుంటే ఇది అంబేద్కర్ రాసిన రాజ్యం అమలవుతున్న రాష్ట్రమా...రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతున్న దుర్మార్గపు ప్రపంచమా..? అనేది తెలియడం లేదని రాప్తాడు మాజి ఎంఎల్ఏ, వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

శనివారం జిల్లా వై.ఎస్.ఆర్.సిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగిరి మండలం ముందు నుంచి పరిటాల కబంధహస్తాల్లో ఉంది. 40 ఏళ్లుగా ప్రజాస్వామ్యం చూడని గ్రామం అది. అక్కడ పరిటాల వారు చెప్పిందే వేదం చేసిందే శాసనం అదే చట్టం అక్కడ అమలయ్యేది కేవలం పరిటాల రాజ్యాంగం. ఏకపక్షంగా పరిటాల కుటుంబానికి మద్దతు తెలిపే గ్రామం అది. ఆ గ్రామంలో సూడో నక్సలైట్లు ఉన్నారు. కిరాయి హత్యలు చేసేవారు ఉన్నారు. రౌడీషీటర్లు ఉన్నారు. వీరంతా పరిటాల సైన్యం. దళిత మైనర్ బాలికపై అఘాయిత్యం జరిగిన ఊరిలో పరిటాల కుటుంబానికి పూర్తి ఆధిపత్యం ఉంది. ఒక దుర్మార్గుడు ఆ బాలికను బెదిరించి లొంగదీసుకుని వీడియో తీసి, ఆ వీడియోను బయటకు పెడతానంటూ బెదిరించి బలత్కారం చేశాడు. అంతటితో ఆగకుండా ఆ వీడియో చూపించి బ్లాక్‌మెయిల్ చేసి 14 మంది మైనర్ బాలికపై ఘోరంగా అత్యాచారం చేశారు. చివరకు వీడియో తీసిన వాడి తండ్రి కూడా ఆబాలికపై కన్నేసి బలత్కరించాడు. ఏడాదికాలంగా ఆ అమ్మాయిని చిత్ర హింసలకు గురి చేశారు. చివరకు న్యాయం కోసం పెద్దమనుషుల వద్దకు పంచాయితీ కోసం వెళితే ఆ పెద్దమనుషులు కూడా గద్దల్లా ఆ బాలికను బలత్కరించారు. ఆ అమ్మాయిని ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించి అబార్షన్ చేయిస్తామని కోరితే కూడా ఎవరూ ఆర్థికంగా సాయం చేయని పరిస్థితి అక్కడ దాపురించిందంటే ఇక అర్థం చేసుకోవాలి. ఆ అమ్మాయి గర్భం దాల్చిన ఆర్నెళ్ల తర్వాత ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ గ్రామంలో కొందరు ప్రజాస్వామ్యవాదులు ఇచ్చిన సమాచారం పోలీసు ఉన్నతాధికారులకు చేరడం, స్వయంగా దళిత మహిళ అయిన ఎస్పి చర్యలు చేపట్టారు అని గుర్తు చేశారు. వాస్తవాలు వెలుగులోకి వస్తుంటే సభ్యసమాజం సిగ్గుపడేవిధంగా ఉందన్నారు. ఇదేనా రాష్ట్రంలో మహిళలకు ఉన్న రక్షణ, ఒక మహిళ ఎంఎల్ఏగా ఉన్న నియోజకవర్గం, ఒక మహిళ ఎస్పిగా ఉన్న జిల్లాలో మైనర్ బాలికపై అత్యంత దారుణంగా నెలల తరబడి అత్యాచారం జరిగితే ఇప్పటిదాకా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. చివరకు దళిత వర్గానికి చెందిన ఎస్పిపై వేటు వేసేందుకు సిద్ధపడుతున్నారు అని ఆయన ధ్వజమెత్తారు. జిల్లా ఎస్పి జోక్యం చేసుకునేదాకా ఆ గ్రామంలో కనీసం ఎవరూ ఫిర్యాదు చేసేందుకు కూడా ముందుకు రాలేదు. ఇంటిలిజెన్స్ వర్గాలు ఏమయ్యాయి, స్థానిక ఎస్ఐ, గ్రామ కానిస్టేబుల్ ఏమి చేస్తున్నారు, చీమ చిటుక్కుమన్నా పరిటాల కుటుంబానికి సమాచారం చేరవేసే గ్రామస్తులు ఇంతటి దారుణ ఘటన చెప్పకుండా ఉంటారా..? వారివద్ద ఈ పంచాయితీ జరగలేదంటారా..? జిల్లాలో ఇద్దరు దళిత ఎంఎల్ఏలు, నాయకులకు నోరు మూగబోయిందా..? మాట గొంతుదాటి బయటకు రానంటోందా.. అని ఆయన ప్రశ్నించారు. ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు దుప్పటి పంచాయితీ చేయాలని చూశాడని, అక్కడికి వెళ్లిన పోలీసులపై తిరగబడ్డారన్నారు. ఈ గ్రామంలో దళితులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారన్నారు. నిందితుల్లో ఇప్పటిదాకా ఎంతమందిని అరెస్ట్ చేశారు..? కేవలం కొందరిని మాత్రమే అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌లో వారికి రాచమర్యాదలు చేసి రిమాండ్‌కు పంపితే సరిపోతుందా.. ఇలాంటి దుర్మార్గులను నడిబజారులో చెప్పులతో ఈడ్చుకుంటూ వెళ్లాలి, అప్పుడే కదా రాష్ట్రంలో మహిళలకు భరోసా కల్పించేది. చంద్రబాబూ..లా అండ్ ఆర్డర్ మీరే చూస్తున్నారు. కీచకుల మెడల్లో చెప్పుల హారాలు వేయించి ఊరేగించేలా చూడండి. ఒక మహిళకు అన్యాయం చేస్తే దాని పర్యావసనం ఏవిధంగా ఉంటుందో సమాజానికి తెలియజెప్పాల్సిన అవసరం ఉంది. రామగిరి ఎస్ఐ సుధాకర్‌యాదవ్‌కు ఈ ఘటన తెలీకుండా ఉంటుందా..? మరి ఇన్ని రోజులు ఎందుకు బయటపెట్టలేదు, ఈ కేసుపై నిష్పక్షపాతంగా విచారణ జరపాల్సిన అవసరం ఉంది. నిందితులను రోడ్డుపై ఈడ్చుకుంటూ కొట్టుకుంటూ వెళ్లాలి.. ఎస్పి నిష్పక్షపాతంగా విచారించండి, నాగరికతను కోరే ప్రతి ఒక్కరూ మీ వెంట నిలుస్తారన్నారు. కీచకులను కాపాడే క్రమంలో మిమ్మల్ని బదిలీ చేయాలని చూస్తే ఎవరూ సహించరన్నారు.

# టీచర్ల బదిలీల్లో స్పౌజ్ దుర్వినియోగం...!

- ఆర్జేడీ, డీఈవోకు బాధిత టీచర్లు ఫిర్యాదు



**అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త**

క్రమశిక్షణ తప్పిన విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టి వారికి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన బాధ్యత టీచర్లదే. కానీ అలాంటి కొందరు తమ స్వార్థం కోసం క్రమశిక్షణ తప్పి ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులకు తప్పుదావ పట్టిస్తూ స్పౌజ్‌ను దుర్వినియోగం చేస్తున్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖలో ప్రస్తుతం టీచర్ల బదిలీలు, పదోన్నతులు జరుగుతున్నాయి. కదిరిలో పనిచేస్తున్న బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ పి.ఉషారాణి స్పౌజ్ వినియోగించి తనకల్లు ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ఆమె భర్త విశ్వనాథ్ సోమందేపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఆ మండలం పక్కన హిందూపురంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం కూడా పోస్టు ఖాళీగా ఉన్నప్పటికీ తనకల్లుకు బదిలీ అయ్యి స్పౌజ్‌ను దుర్వినియోగం చేసింది. తనకల్లుకు మొదట ఆప్షన్ ఇచ్చుకున్న ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ లీలావతి తలుపుల కి బదిలీ అయ్యారు. తలుపులకు ఆప్షన్ ఇచ్చుకున్న ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ భాస్కర్‌చంద్ర పామిడికి బదిలీ అయ్యారు. ఇలా టీచర్ పి.ఉషరాణి స్పౌజ్ దుర్వినియోగం చేయడం వలన తమకు అన్యాయం జరిగిందిని, ఆ టీచర్ పై చర్యలు తీసుకోవాలని బాధిత టీచర్ భాస్కర్‌చంద్ర శుక్రవారం సాయంత్రం ఆర్జేడీ కె.శామ్యూల్, డీఈవో ఎం.ప్రసాద్‌బాబును స్వయంగా కలిసి ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా విడపనకల్లు మండలం హావళిగి జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న టీచర్ సి.వెంకటలక్ష్మి భర్త సి.వెంకటేశులు ధర్మవరం మండలం చిగిచెర్ల జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తూ గత నెల 31న పదవీ విరమణ పొందారు. అయితే ఆ మహిళా టీచర్ స్పౌజ్ పాయింట్లు వినియోగించి దగ్గరల్లో స్థానానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయం భయటకు రావడంతో విద్యాశాఖ అధికారులు స్పౌజ్ పాయింట్లు తొలగించి జనరల్ కింద ముదిగుబ్బకు బదిలీ చేశారు. కానీ ఆ టీచర్‌పై ఎలాంటి శాఖపరమైన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అంతే కాకుండా ఆమడగూరు మండలం పూలకుంటపల్లి ఎంపిపిఎస్‌లో పనిచేస్తున్న ఎస్జీటీ టీచర్ కె.షబ్రీనా ఖాన్, హిందూపురం మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఎస్జీటీ టీచర్ ఎస్.కె.రఫీక 2019లో జరిగిన టీచర్ల బదిలీల్లో స్పౌజ్ వినియోగించి అక్కడికి బదిలీ అయ్యారు. కానీ ప్రస్తుతం జరుగుతున్న టీచర్ల బదిలీల్లో కూడా స్పౌజ్ వినియోగించి దరఖాస్తు చేసుకున్నారు. ఎనిమిదేళ్లకు ఒక సారి వినియోగించాల్సిన స్పౌజ్‌ను ఎనిమిదేళ్లు కాకముందే వినియోగించి బదిలీకి దరఖాస్తు చేసుకోవడంపై ఇతర టీచర్లు జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా కొందరు టీచర్లు డీఎస్సీలో ఎలాంటి పీఎచ్ లేకుండా ఎంపికైయ్యారు. కానీ కొందరు పాయింట్లు కోసం పీహెచ్ సర్టిఫికెట్లను అక్రమంగా పొంది అలవెన్స్ కూడా పొందుతున్న టీచర్లు, బోగస్ స్పోర్ట్స్ సర్టిఫికెట్లు ద్వారా పాయింట్లు పొంది దగ్గర స్థానాలకు బదిలీ అయిన టీచర్లపైన, అదనంగా పాయింట్లు వేసుకొని అక్రమాలకు పాల్పడుతున్న టీచర్లపై జిల్లా విద్యాశాఖకు పదుల సంఖ్యలో ఫిర్యాదుల వచ్చాయి. ఇంకా అలాంటి టీచర్లపై ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. ఫిర్యాదులు వచ్చిన టీచర్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది జిల్లా విద్యాశాఖలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

**ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం**
**డీఈవో ఎం.ప్రసాద్ బాబు**

టీచర్ల బదిలీల్లో స్పౌజ్ దుర్వినియోగం,పీహెచ్, స్పోర్ట్స్ సర్టిఫికెట్లపైన, అదనంగా పాయింట్లు వేసుకోవడంపై ఆధారాలతో సహా ఫిర్యాదులు వచ్చాయి. ఆ ఫిర్యాదులను విద్యాశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు పంపించడం జరిగింది. తప్పు చేసిన టీచర్లపై మాత్రం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం.

# ఆదినారాయణ యాదవ్ నీ కుతంత్రాలు మానుకో

- ఒక ఆడపడుచు కంట కన్నీరు ఒలికితే నీకు పుట్టగతులు ఉండవు
- పరుల సొమ్ము పాముతో సమానం అన్న సంగతి గుర్తెరిగి మసులుకో
- ప్రజా తిరుగుబాటులో నీకు భంగపాటు తప్పదు
- ఉమ్మడిఅనంతపురం జిల్లాలో అజాతశత్రువుగా జీవనం సాగిస్తు
- మీడియా సమావేశంలో ఫైర్ అయిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



మీడియాతోమాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

**ఓడి చెరువు, జూన్ 7 ప్రభాతవార్త**

ముదిగుబ్బ మండల ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పై శనివారం మాజీ మంత్రి, పుట్టపర్తి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి ఘాటుగా విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ. నల్లమాడ మండలం ఎద్దులవారి పల్లికి చెందిన ఓ అంగన్వాడీ కార్యకర్తకు జరిగిన అన్యాయంపై తాను అప్పట్లో అనగా వైసీపీ ప్రభుత్వ హయాంలో అండదండలుగా ఉండి ఆమెను ఒక కామాంధుడి నుంచి కాపాడి ఆమెకు అన్ని విధాల సహాయం చేసిన సంగతి జగమెరిగిన సత్యం అని పల్లె స్పందించారు. అయితే ఆమె అప్పట్లో తనకు ఓ వైసీపీ నాయకుని నుండి తనకు జరిగిన అన్యాయాన్ని నాయకుని లైంగిక వేధింపులను పల్లె రఘునాథ్ రెడ్డి అడ్డుకొని తనకు న్యాయం చేసి తనకు అండగా నిలిచాడు. అయితే సదరు ఆదినారాయణ యాదవ్ తన భూకబ్జాలకు భూదందాలకు పల్లె రఘునాథ్ రెడ్డి అడ్డుగా ఉన్నాడని సదరు అంగనవాడి కార్యకర్త మీడియా సమావేశంలో వైసీపీ పార్టీకి చెందిన నాయకుడు తనకు చేసిన అకృత్యాన్ని మీడియాతో మాట్లాడిన వాస్తవ విషయాలను పక్కన పెట్టి ఆ స్థానంలో అనగా ఆ మాటల స్థానంలో ఇతర నీచమైన మాటలను రికార్డ్ చేసి తనపై కట్టుకథలు అల్లి పబ్బం కడుపుకుంటున్న ఆదినారాయణ యాదవ్ నీకిది తగునా అని పల్లె సూటిగా ప్రశ్నించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాను లక్షలాదిమంది విద్యార్థినీ విద్యార్థులకు విద్యను అందించానన్నారు. సామాన్య లెక్చరర్‌గా పనిచేసే రాత్రి పగలు కష్టపడి తాను ఈ స్థానానికి ఎదిగిన ఒదిగి ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు ఆర్థికంగా సామాజికంగా అండదండలుగా ఉంటున్నానన్నారు. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో అజాతశత్రువుగా పేరుగాంచిన తనపై ఆదినారాయణ చేస్తున్న ఆరోపణలు ఏమాత్రం సబబుగా లేవన్నారు. అతను చేస్తున్న ఆరోపణలు ఏ ఒక్కటి నిజమైనా.. రాజకీయ సన్యాసం చేస్తానని పల్లె తీవ్రంగా హెచ్చరించారు. కేవలం ఒక ఆడబిడ్డను మాట్లాడిన మాటలను వక్రీకరించి తనపై అబాండాలు వేస్తే సహించేది లేదన్నారు. సోషల్ మీడియా వేదికగా సదరు అంగన్వాడీ టీచర్ మాటలను వక్రీకరించడం నీ కుటీల కుతంత్ర రాజకీయ కుట్రలకు నిదర్శనంగా నిలిచిందన్న సంగతి ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతి ఒక్కరికి తెలుసునని పల్లె ధ్వజమెత్తారు. నీవెన్ని జిమ్మిక్కులు చేసిన అవాకులు చవాకులు పేలిన కొండను చూసి కుక్క మొరిగినట్లుగా ఉంటుందని ఆయన ఎద్దేవ చేశారు. అంతేకాక తనపై ఎంతో నమ్మకంతోను విశ్వాసంతోను ఉన్న పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మీకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పల్లె తీవ్రంగా హెచ్చరించారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం పనులను వేగంగా పూర్తి చేయాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 7 ప్రభాతవార్త**

ఈనెల 10వ తేదీన ప్రారంభమయ్యే రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం నగరం లోని జెఎన్‌టియు అడ్మిన్ బిల్డింగ్‌లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్టణం నుండి వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 10వతేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభిం చనున్నారన్నారు. జెఎన్‌టియు అడ్మిన్ బిల్డింగ్‌లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం పనులను వేగంగా పూర్తి చేయాల న్నారు. ఇందుకోసం అవసరమైన మనుషు లను నియమించాలన్నారు. భవనం ముందు భాగంలో గార్డెన్ ఏర్పాటు కోసం ప్రణాళిక వుండాలని, గార్డెన్‌ను అందంగా తయారు చేయాలని, లైటింగ్ బాగుండాలని, కింది భాగంలో క్లీనింగ్, పాలిషింగ్ చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మైక్ ఫెసిలిటీతో పాటు బ్యాక్ గ్రౌండ్ కూడా బాగా ఉండాలని కలెక్టర్ సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఇ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రతాప్‌రెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఆర్అండ్‌బి డిఇలు బాల కాటమయ్య, పద్మనాభరెడ్డి, ఎన్‌ఐసి డిఐఓ రవిశంకర్, తహశీల్దార్ హరికుమార్, ఏఇలు కోటేశ్వర్‌రెడ్డి, వై.కావ్య, ఎం.కా వ్య, కాంట్రాక్టర్లు, హార్టికల్చర్ అధికారి పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో జూన్ 10 నుండి 25వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు

విజయం సాధించిన అనంత జట్టుఅండర్ 23 వన్డే అనంతపూర్ ఛాంపియన్స్

త్రాగునీటి కోసం రోడ్ ఎక్కిన మహిళలు...

ఘనంగా ఈద్‌ఉల్‌అధా బక్రీద్ పర్వదినం

4>>

02ATP07_02ATP07.qxd 07-06-2025 PM 11:25 Page 1



## ముగిసిన బాబురెడ్డి అంత్యక్రియలు

హాజరైన ముఖ్య నాయకులు



నివాళులర్పిస్తున్న దీపికా వేణురెడ్డి



శ్రద్ధాంజలి ఘటిస్తున్న యలహంక ఎమ్మెల్యే

**హిందూపురం జూన్ 7 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బాబురెడ్డి అంత్యక్రియలు స్వగ్రామం సోమందేపల్లి మండలం చల్లాపల్లి లో శనివారం మధ్యాహ్నం ముగిసాయి. శుక్రవారం బెంగళూరులోని ఓ హాస్పిటల్లో చికిత్స పొందుతూ గుండెపోటుతో ఆయన మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం ఉదయం స్వగ్రామానికి భౌతికకాయం తీసుకొచ్చారు. బాబురెడ్డి ఆప్త మిత్రుడు, బెంగళూరు యలహంక ఎమ్మెల్యే విశ్వనాథ్, హిందూపురం నియోజకవర్గం దీపిక వేణురెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ,, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, మధుమతిరెడ్డి, ఎన్ ఎ శివకుమార్, వైసిపి కౌన్సిలర్లు, హిందూపురం, పెనుకొండ నియోజకవర్గాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బ్రాహ్మణ సంఘం ఆవిర్భావ వేడుకలు



ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న బ్రాహ్మణ సంఘం సభ్యులు

**హిందూపురం టౌన్ జూన్ 07 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సమైక్య సంఘం ఆవిర్భావ వేడుకలు శనివారం హిందూపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు అనంతరం సంఘం యొక్క లక్ష్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణరావు, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు దేశాయి మురళి, రాష్ట్ర మహిళా కార్యదర్శి దోనేపూడి శ్రీవాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారుతీరావు, రాజేంద్రప్రసాద్, కల్లూరు ఆదినారాయణ, శివానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జిల్లా కోశాధికారి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు రామమూర్తి, కార్యవర్గ సభ్యులు సతీష్, వెంకటరమణ, రాఘవేంద్ర, రామకృష్ణ, రాజశేఖర్, అనిత లక్ష్మి, సీమ, రవీంద్రనాథ్, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## బాబురెడ్డికి నివాళులర్పించిన లేపాక్షి ఎంపిపి



బాబురెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూన్ 7 ప్రభాతవార్త**

పెనుకొండ మాజీ వైసిపి కన్వీనర్, సీనియర్ వైకాపా నాయకుడు చల్లపల్లి బాబురెడ్డి భౌతికకాయానికి లేపాక్షి ఎంపిపి వెంకటరత్నమ్మ నారాయణస్వామి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి కన్నీటి వీడుకోలు పలికారు. బాబురెడ్డి శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. అతని భౌతికకాయాన్ని సోమందేపల్లి మండలంలోని చల్లపల్లికి తరలించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ వైసిపి నేత నారాయణస్వామి, పలువురు మండల సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు బాబురెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## నూతన టిడిపి మండల కన్వీనర్‌కు సత్కారం



టిడిపి మండల కన్వీనర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూన్ 7 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో మండల పాత్రికేయులు నూతనంగా ఎంపికైన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అభిలాష్‌ను శనివారం ఘనంగా సత్కరించారు. స్థానిక టూరిజం గెస్ట్ హౌస్‌లో స్థానిక విలేకరులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ మండల అభివృద్ధిలో తనకు సహకరించాలని విలేకరులను కోరారు. తనకు అవసరమైన సలహాలు సూచనలు అందచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

## 9న షైనింగ్ స్టార్ అవార్డులు ప్రధానోత్సవం

**కొత్తచెరువు జూన్ 07 ప్రభాతవార్త**

2024 2025 విద్యా సంవత్సరంలో పది, ఇంటర్ విద్యార్థులకు ఈనెల తొమ్మిదో తేదీన షైనింగ్ స్టార్ అవార్డులు సత్య సాయి జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈనెల తొమ్మిదో తేదీన మైలేపల్లి సమీపంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర కళ్యాణమండపం నందు షైనింగ్ స్టార్ అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించబడునని డీఈవో జీ కృష్ణప్ప తెలిపారు పదవ తరగతిలో 500 మార్కులు పైన సాధించిన విద్యార్థులకు ప్రతి మండలానికి ఆరుగురు (ఓసి 2, బీసీ2, ఎస్సీ1, ఎస్టి1 ) చొప్పున ఎంపిక చేశారు అలాగే ఇంటర్మీడియట్ లో830 పైన మార్కులు వచ్చిన విద్యార్థులు 36 మంది ఎంపికయ్యారు ఈ కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులు హాజరుకావాలని ఆయన తెలిపారు

## కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోండి

- వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, వైసిపి నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి, ఆనంద రంగారెడ్డి .వైసిపి నాయకులు

**మడకశిర టౌన్ జూన్ 7 ప్రభాతవార్త**

ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని సత్య సాయి జిల్లా రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఈ జిల్లాలో కూడా రైతు ఆత్మహత్యలు సంభవిస్తున్నాయని ప్రభుత్వం వెంటనే రైతు ను ఆదుకొనేందుకు చర్యలు చేపట్టాలని వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి మాజీ డిసిసి బ్యాంక్ ఉపాధ్యక్షులు ఆనంద రంగా రెడ్డి, రాష్ట్ర వక్కలిగ విభాగం అధ్యక్షులు రంగే గౌడ్.జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి లు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ: ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా కరువు తాండవిస్తూ ఉంటే కరువు మండలాలు ప్రకటనలో అన్యాయం జరిగిన పట్టించుకోలేదని అన్నారు. ప్రత సీజన్లో రైతులకు అందించవలసిన వేరుశనగ విత్తనంతో పాటు ఇతర విత్తనల పంపిణీలో గతంలో పంపిణీ చేసిన పరిమాణాని కన్నా సగానికి సగం తగ్గించి, ధర కూడా అధికంగా నిర్ణయించి రైతులకు ఇబ్బందుల గురి చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు ఒక్క పాసు పుస్తకం కూడా పంపిణీ చేయకపోవడంతో రాష్ట్రంలో కొత్తగా వన్ బి లో పొందిన రైతులు బ్యాంకుల నుండి రుణాలు పొంద లేకపోతున్నారని ముఖ్యంగా ప్రభుత్వమిచ్చిన పట్టా భూముల విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వంలో పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి రైతులను ప్రోత్సహించిందని ప్రస్తుతం ప్రభుత్వం ఆ పథకానికి స్వస్తి చెప్పడం తో రైతులే ప్రీమియం చెల్లించవలసి వచ్చిందని మూలిగే నక్కపై తాటి చెట్టు పడినట్లు ఇబ్బందుల్లో ఉన్న రైతులకు పెనుభారంగా పరిణమించిందని అన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర వక్కలిగ విభాగం అధ్యక్షులు రంగే గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు శేషాద్రి, క్రిస్టియన్ మైనారిటీ విభాగ అధ్యక్షులు నరసింహ, బూత్ కమిటీ విభాగ అధ్యక్షులు మల్లికార్జున, విద్యార్థి విభాగం నాయకులు నితిన్ రెడ్డి నాయకులు రంగనాథ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిఐ శేఖర్‌ను సన్మానించిన మైనార్టీలు



సిఐని సన్మానిస్తున్న ముస్లింలు

**గోరంట్ల, జూన్ 7 ప్రభాతవార్త**

గోరంట్ల మండల వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలు బక్రీద్ పండుగను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఈద్గా మైదానం వద్ద సిబ్బందితో బందోబస్తు నిర్వహించిన సిఐ బోయ శేఖర్‌కు మైనార్టీ నాయకులు షేక్ అజ్మతుల్లా ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ శేఖర్ ముస్లిం మైనార్టీలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మౌలానా మహమ్మద్, అబ్దుల్‌ఫైజ్‌తో పాటు అహమద్, ఫరూక్, మునీర్, శంషుద్దీన్, షౌకత్, జియవుల్లా, షఫివుల్లా, బాష, రఫీక్, అబ్దుల్‌హక్, అబ్దుల్‌రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

**గోరంట్ల, జూన్ 7 ప్రభాతవార్త**

బక్రీద్ వేడుకలను ముస్లిం మైనార్టీలు భక్తిశ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని నూతన ఈద్గా మైదానం, పాత ఈద్గా మైదానం, పాలసముద్రం, పులేరు, బూదిలి, మల్లాపల్లి, గౌనివారిపల్లి, వానవోలు గ్రామాల్లో వున్న ఈద్గా మైదానాల్లో ముస్లిం మైనార్టీలు వారి వారి మసీదుల నుండి ర్యాలీగా చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, అదేవిధంగా ముస్లిం మత గురువులు ప్రతి ఒక్కరిలో శాంతి స్వభావత్వం కలగాలని, ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా మెలగాలని సుఖశాంతులతో జీవించాలని తదితర ఖురాన్‌లోని ఆధ్యాత్మికతను బోధించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా గోరంట్ల సిఐ బోయ శేఖర్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

**గుడిబండ జూన్ 7 ప్రభాతవార్త**

మండలంలోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రాళ్లపల్లి, గుడిబండ, మండలపల్లి, కొంకల్లు, ఎస్. రాయపురం గ్రామాలలో గల ఈద్గా మైదానాలలో ముస్లిం సోదరులు వారి వారి మసీదుల నుండి ర్యాలీగా చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అదేవిధంగా ముస్లిం మత గురువులు ప్రతి ఒక్కరిలో శాంతి స్వభావతత్వం కలగాలని, ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా మెలగాలని సుఖశాంతులతో జీవించాలని ఖురాన్ లోని ఆధ్యాత్మి కథను బోధించారు, ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## అగళి మండలానికి 1730 క్వింటాళ్ల వేరుశనగ మంజూరు

- ఇప్పటికి 800 బస్తాలు సిద్ధం

**అగళి, జూన్ 7 ప్రభాతవార్త**

రైతులకు ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ సాగు చేసుకోవడానికి అగళి మండలానికి 1730 క్వింటాళ్ల వేరుశనగ మంజూరైందని వ్యవసాయ అధికారి శేఖర్‌నాయక్ తెలిపారు. అందులో ఇప్పటికే 800 బస్తాల వేరుశనగ రైతు సేవా కేంద్రంలో సిద్ధంగా ఉందని వేరుశనగ అవసరైన రైతులు రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని పొందగలరని ఏఓ తెలిపారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

**బత్తలపల్లి, జూన్ 7 ప్రభాతవార్త**

ముస్లిం సోదరులు పవిత్రంగా భావించే పండుగల్లో ఒకటైన బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. శనివారం మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులంతా కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ తెలుపుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం 9 గంటల నుంచే స్థానిక పోలీసు స్టేషన్ సమీపంలోని ఈద్గా మైదానానికి ముస్లిం సోదరులు చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోలాన మాట్లాడుతూ స్నేహ శీలికి, ధర్మానికి ప్రతీక బక్రీద్ పండుగ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదీనా, జామీయా, నూరానీయా మసీదులకు చెందిన ముతవల్లి సులేమాన్, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, మత పెద్దలు జిలాన్సాబ్, సుబహాన్, మాబాషా, కాశీంసాబ్, సత్తార్, జిక్రియా, ట్రైలర్ బాజా, పోస్టు బాబ, పోస్టు బావలి, ఆసిప్, జైన్, షాషా, మక్బుల్, బాబాజాన్, ట్రైలర్ రియాజ్, గపూర్, ముస్తఫా. రియాజ్, ఆలీమోళా, అబ్దుల్ రజాక్, తంతులు రఫీ, సిలార్బాజ్, ఎన్ఎస్, మాబాషా. కొలిమి బాబా, నడిమింటి హాసన్సాబ్, బైలర్ బాబా, ఉస్మాన్, ముస్తఫా, దాదావలి, నూరుల్లా, మున్నా, ముత్తుంసాబ్... మహమ్మద్, అలీమాలా, ప్లాట్ల మోలా, టైలర్ రఫీ, షేక్షావలి. ముస్తఫా. కాశీంచలి. తదితరులు పాల్గొన్నారు. ఈద్గా వద్ద మైనార్జీలు ప్రార్థనలు చేస్తుండగా బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ప్రార్థనలు అనంతరం మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎద్దుల బండిని ఢీకొన్న ఐచర్ వాహనం

- రైతుకు తీవ్రగాయాలుగాయపడిన ఎద్దులు, తునాతునకలైన బండి



ప్రమాదంలో గాయపడిన వీరనారప్ప, తునాతునకలైన ఎద్దులబండి

**బత్తలపల్లి, జూన్ 7 ప్రభాతవార్త**

వ్యవసాయ పనుల నిమిత్తం వస్తున్న ఎద్దుల బండిని వెనుక నుంచి ఐచర్ వాహనం ఢీ కొనడంతో రైతు తీవ్రంగా గాయపడగా, రెండు ఎద్దులు గాయ పడ్డాయి. ఎద్దుల బండి తునాతునకలైంది. ఈ సంఘటన శనివారం తెల్లవారు జామున బత్తలపల్లి మండలం వేల్పుమడుగు క్రాస్ సమీపంలో చోటు చేసుకుంది. బత్తలపల్లి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మవరం రూరల్ మండలం గొట్లూరు గ్రామానికి చెందిన రైతు వీరనారప్ప శనివారం తెల్లవారుజామున వ్యవసాయ పనుల నిమిత్తం ఎద్దుల బండితో బత్తలపల్లి మండలం వేల్పమడుగు గ్రామానికి వస్తున్నారు. ఎద్దుల బండి వేల్పుమడుగు క్రాస్ సమీపంలోకి రాగానే ధర్మవరం నుంచి బత్తలపల్లి వైపు వేగంగా వస్తున్న ఐచర్ వాహనం ఎద్దుల బండిని. వెనుక వైపున ఢీ కొంది. ఈ ప్రమాదంలో రైతు వీరనారప్ప ఎద్దుల బండిలో నుంచి ఎగిరి అల్లంత దూరంలో పడిపోవడంతో నడుములు విరిగినట్లు తెలిపారు. అదేవిధంగా ఎద్దులు సైతం గాయపడ్డాయి. ఎద్దుల బండి తునాతునకలైంది. ప్రమాదాన్ని గమనించిన ఇటుకల బట్టీ వద్దనున్న కూలీలు అప్రమత్తమై వాహనాన్ని కొంత దూరం వెంబ డించినట్లు తెలిసింది. అయితే వాహనం ఆపకుండా వెళ్లిపోయినట్లు తెలిపారు. క్షతగాత్రున్ని బత్తలపల్లి ఆసుపత్రికి తరలించాలి. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంకు తరలించారు. సమాచారం అందుకున్న బత్తలపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను ఆరా తీశారు. నిలవకుండా వెళ్ళిన వాహనం కోసం పోలీసులు గాలిస్తున్నారు. సిసీ కెమెరాలను పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆటో బోల్తా డ్రైవర్ కు తీవ్ర గాయాలు



ప్రమాదంలో గాయపడిన ఆటో డ్రైవర్, దెబ్బతిన్న ఆటో

**బత్తలపల్లి, జూన్ 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని జ్వాలాపురం వద్ద జాతీయ రహదారిపై డివైడర్లను ఢీకొని ఆటో బోల్తా పడగా డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. శనివారం సాయంకాలం కడప పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ గ్రంధే శ్రీనివాసులు కడప నుండి అనంతపురానికి వస్తుండగా మార్గమధ్యంలో జ్వాలాపురం వద్ద డివైదర్ను ఢీకొనగా ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న డ్రైవర్ శ్రీనివాసులకు మాత్రమే గాయాలైనాయి. స్థానికులు గమనించి ఆటో డ్రైవర్ను అంబులెన్స్ లో ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు.

## క్రికెట్ జిల్లా జట్టుకు ధర్మవరం బాలిక ఎంపిక

**ధర్మవరం, జూన్ 7,ప్రభాతవార్త**



బాలికను అభినందిస్తున్న దృశ్యం

ధర్మవరం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్లో శిక్షణ పొందుతున్న జెన్నె గోపిచందన అండర్15 బాలికల విభాగంలో నెల్లూరులో ఈనెల 9వతేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే జిల్లా క్రికెట్ టోర్నీకి అనంతపురం జట్టుకు ఎంపికైనట్టు క్రికెట్కోచ్ రాజ శేఖర్రెలిపారు. దీంతో శనివారం ఆర్డీటీ క్రీడామైదానం లో ఎంపికైన జెన్నె గోపిచందనను క్రికెట్ అసోషియేషన్ మండలఅధ్యక్షుడు వడ్డే బాలాజీ, కార్యదర్శిశివశంకర్లు అభినందించారు. ఆర్డీటీ ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేయడం వల్ల ప్రతిభ ఉన్న ప్రతిక్రీడాకారుడుకి ఎంతో ఉపయోగమన్నారు.

## ప్రధాన అర్చకుడు నరసింహ బట్టర్ మృతి

**అమరాపురం జూన్ 7 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలో ప్రముఖ దేవాలయాల్లో ప్రధాన అర్చకుడైన నరసింహ బట్టర్(66) శనివారం తుమకూరులో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు హరీష్ బట్టర్, నరేష్ బట్టర్ తెలిపారు. అంత్యక్రియలు ఆదివారం అమరాపురంలో నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రధాన అర్చకుడు నరసింహ బట్టర్, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం, శ్రీ శనీశ్వర స్వామి దేవాలయం, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ,నిడగల్లు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, హుదుగురు నరసింహస్వామి దేవాలయం, అంతేకాకుండా పెళ్లిళ్లు, సత్యనారాయణ పూజలు నిర్వహించేవారని మంచి పేరును సంపాదించుకున్నారు. ప్రధాన అర్చకులు నరసింహ భట్టారు స్వామీజీ మృతి మండల ప్రజలకు , ఆర్యవైశ్యులకు, అందరికీ తీరని లోటు కలిగింది. ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా, అశోక్ కుమార్ ,రాము, శ్రీధర్, వినుథ్ ,మంజునాథ్ తదితరులు అర్చకుల భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## స్థలం యజమాని అనుచరులు పై దాడి



దాడిలో గాయపడిన కాసి ,బాలకృష్ణ

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న సుశీలమ్మ, సాగర్ రెడ్డి

**కొత్తచెరువు జూన్ 07 ప్రభాతవార్త**

కొత్తచెరువు మండల కేంద్రంలో ధర్మవరం రోడ్డు నందు 7.6 5 స్థలంలో విషయంలో శనివారం మధ్యాహ్నం స్థల యజమాని అనంతపురం వేణుగోపాల్ నగర్ కు చెందిన తుమ్మల రెడ్డి గారి సుశీలమ్మ కుమారుడు సాగర్ రెడ్డి కూలీలతో కలసి స్థలం కు కంచ పనులు చేస్తుండగా మాజీ జడ్పిటిసి మహాలక్ష్మి భర్త దాల్మిల్ సూరి తమ అనుచరులతో వాహనాలతో 20 మంది దాకా వచ్చి కట్టలు రాడ్లు రాళ్ల తో వారి పైన విచక్షణ రహితంగా దాడి చేశారని ఆమె కొత్తచెరువు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఫిర్యాదు చేశారు బాధితురాలు తెలిపిన మేరకు ఐదు సంవత్సరాల క్రితం సర్వే నెంబర్ 446 ధర్మవరం రోడ్డు నందు 7.65 సెంట్లు స్థలాన్ని కొనుగోలు చేసి మొత్తం డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోవడం జరిగిందన్నారు స్థలాన్ని శుభ్రం చేసి ముళ్ల కంచ వేస్తుండగా దాల్ మిల్ సూరి అనుచరులతో వచ్చి తమపైన విచక్షణ రహితంగా దాడులు చేయడంతో కుమారుడు సాగర్ రెడ్డి చెయ్యికి గాయాలు కాగా తనకు అడ్డువచ్చిన ముత్యాలమ్మ బాలకృష్ణ కాశి మిగతా ఐదు మంది వరకు తలకు చేతులు కాళ్లకు గాయాలు అయ్యాయి అన్నారు తెలిసిన సమాచారం మేరకు పుట్టపర్తి రూరల్ ఎస్పై లింగన్న పోలీసులు వెళ్లి వారిని అక్కడ నుంచి చెదరగొట్టడం జరిగింది అనంతరం ఆ స్థలం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది వెంటనే వీరిని వెంటనే పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ చికిత్స పొందుతున్నారు సీఐ సురేష్ కుమార్ తెలిపిన మేరకు బాధితులు ఐదు సంవత్సరాల క్రితమే ఆ స్థలాన్ని కొనుగోలుచేసి కంచె ఏర్పాటు చేసే క్రమంలో వారి పైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయకుండా దాడులు చేయడం సరికాదన్నారు వీటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో కార్మికునికి తీవ్రగాయాలు

- లైన్ ఇన్‌స్పెక్టర్ నిర్లక్ష్యమే కారణమన్న సిపిఎం నాయకులు

- బాధితున్ని పరామర్శించిన ఏడిఇ నాగేంద్ర



మస్తాన్‌ను పరామర్శిస్తున్న ఏడిఇ నాగేంద్ర

**గుంతకల్లు, జూన్ 7 ప్రభాతవార్త**

విద్యుత్ షాక్‌తో ఫోల్ టు ఫోల్ కాంట్రాక్ట్ కార్మికుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. శనివారం పట్టణంలోని పాత గుంతకల్లు బిసి హాస్టల్ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద డి-1 సెక్షన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడు మస్తాన్ మరమ్మతులు చేస్తుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. సంబంధిత లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేసులు ఎల్‌సి తీసుకుని పనులకు పురమాయించగా ఒక్కసారిగా విద్యుత్ సరఫరా కావడంతో మస్తాన్ ప్రమాదానికి గురయ్యాడు. దీంతో మూడు చేతివేళ్ళ తెగిపడి, కుడి కాలుతో పాటు, నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితున్ని హుటాహుటిన స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి తీవ్రంగా వుండడంతో వైద్యులు అనంతపురం ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఇదిలా వుండగా లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేసులు నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని సిపిఎం నాయకులు బి.శ్రీనివాసులు ఆరోపించారు. ఎల్‌సి తీసుకున్నా ప్రమాదం ఎలా జరిగిందని ఆయన ప్రశ్నించారు. కేవలం సంబంధిత అధికారి బాధ్యతారాహితంగా వ్యవహరించడం వల్లనే ప్రమాదం జరిగిందన్నారు. బాధితునికి మెరుగైన వైద్యం అందించి వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే సంబంధిత లైన్ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. విషయం తెలుసుకున్న ఏడిఇ నాగేంద్ర అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితున్ని పరామర్శించారు. సంఘటనపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఏడిఇ ప్రభాతవార్తకు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

**కొత్తచెరువు జూన్07 ప్రభాతవార్త**

కొత్తచెరువు మండల పరిధిలోని కనిశెట్టిపల్లి మాజీ సర్పంచ్ శివారెడ్డి శివారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి శనివారం బాధిత కుటుంబాల కుటుంబ సభ్యులకు మనోధైరం కల్పించి సభ్యులను పరామర్శించారు అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీటీసీ చింతకాయల రామన్న వారి ఇంటి దగ్గరికి వెళ్లి ఆరోగ్య విషయాలు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేశవరెడ్డి మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి బీసీ సెల్ నాయకులు నారాయణ కార్యవర్గ సభ్యులు వాల్మీకి శంకర్ నరసింహారెడ్డి కొండారెడ్డి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక

**రొద్దం. జూన్ 7 ప్రభాతవార్త**

బక్రీద్ పండుగ ముస్లిం సోదరులకు దానధర్మం, గౌరవం అవసరమైన వారికి సాయం చేయడం ఈ పండుగ ఉద్దేశం దైవభక్తి త్యాగనిరతికి బక్రీ ద్ అద్దం పడుతుంది మండల కేంద్రమైన రొద్దంలో ముస్లిం సోదరులు ఉదయాన్నే అందరూ కలిసి ఈదుగా వద్దకు చేరుకొని మత పెద్దలు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ పండుగ ను ఉద్దేశించి మత పెద్దలు తెలియజేస్తూ దాతృత్వాన్ని మించి మరొకటి లేదని స్ఫూర్తిని ఈ పండుగ చాటి చెబుతుంది భక్తి ప్రపత్తులతో జరుపుకుంటున్న ఈ పండుగ ముస్లిం సోదరులు భాగస్వాములు అవుతారని వారు చూపిన త్యాగం అంకితభావం మానవాళికి ఆదర్శంగా నిలవాలని ముస్లింలు పరస్పర ప్రేమతో ఐక్యతతో జీవించాలని అవసరం ఉన్నవారికి సహాయం చేయాలని మత పెద్దలు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## రెండవ రోజు హాకీలో గోల్స్ వర్షం కురిపించిన సత్యసాయిజిల్లా జట్టు

**ధర్మవరం, జూన్ 7, ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయి టోర్నీలోసత్యసాయిజిల్లా జూనియర్ మహిళల హాకీ జట్టు సత్తాచాటింది. హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో భీమవరంలోని బీఎన్ఆర్ కళాశాల మైదానంలో శనివారం జరిగిన లీగ్ మ్యాచ్లో రెండవ రోజు గోల్స్వర్షం కురిపించింది. శ్రీసత్యసాయిజిల్లా 11-0గోల్స్ తేడాతో నెల్లూరు జట్టును ఓడించినట్టు కోమ్మారుతీకుమార్, మేనేజర్ అరవిందగౌడ్లు పేర్కొన్నారు. జిల్లాజట్టులో నసీమా 3గోల్స్, నవ్యశ్రీ 3, మాధురి బాయ్2, ప్రవిత, వైష్ణవి, వర్ష ఒక్కొక్కరు ఒక గోల్స్ చేశారు.

సత్యసాయి జిల్లా హాకీ జట్టుతో కోచ్, మేనేజర్లు →



# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

**- వైయస్సార్సీపి సత్యసాయి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోవింద నాయక్**



ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న గోవిందనాయక్

నంబులపూలకుంట, జూన్ 7 ప్రభాతవార్త
మండల పరిధి వెలిచలముల ముస్లిం సోదరులందరికీ శనివా రం బక్రీద్ పండుగ రోజున మిఠాయిలు పంచుతూ తినిపి స్తూ ఆనందంగా వారితో వైఎస్ ఆర్సి పి ఎస్టి జిల్లా సెల్లు అధ్యక్షు డు గోవింద నాయక్ శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో వారి కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని మహమ్మద్ ప్రవక్త యొక్క దీవె నలు ప్రతి ముస్లిం సోదరులకు అందాలని కోరుకుంటూ వెలిచలముల గ్రామ ంలో ముస్లిం సోదరులకు ఇంటింటికి వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్



బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

అమడగూరు,
జూన్ 7 ప్రభాతవార్త
అమడగూరు మండలంలో శనివా రం బక్రీద్ వేడుకలను ముస్లిం సో దరులు ఘనంగా నిర్వహించుకున్నా రు. ఈ సందర్భంగా మసీదులు, ఈ ద్గాల వద్దకు ముస్లింసోదరులు ర్యా లీగా తరలివెళ్లారు. అనంతరం మతపె ద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బక్రీద్ పండుగ విశిష్టతను మతపెద్దలు వివరించారు. కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సోదర భావంతో నడుచుకోవాలని, త్యాగనిరతికి, ధర్మ నిబద్ధతకు ప్రతీక బక్రీద్ పండుగన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందో త్సాహాలతో బక్రీద్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు హిందువులు శుభాకాంక్షలు తెలియచేశారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదినం



ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, జూన్ 7 ప్రభాతవార్త
మండలంలోని యాడికి, రాయలచెరువు, చందన, నిట్టూరు, వేముల పాడు తదితర గ్రామాల్లో శనివారం ముస్లిం సోదర సోదరీమణులు బక్రీద్ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఉదయం 8 గంటలకు ఆయా గ్రామాల్లోని ప్రార్థనా మందిరాలకు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు తరలిరావడం అక్కడి నుండి అల్లాను స్తుతిస్తూ ర్యాలీగా ఈద్గా మైదానానికి చేరుకోవడం జరిగింది. ముస్లిం మత పెద్దలు బక్రీదు పర్వదిన విశిష్టత గురించి, ఆవశ్యకత గురించి వివరించారు. త్యాగనిరతికి బక్రీదు పర్వదినము సూచకమని, ప్రతి ముస్లిం అల్లా సూచించిన మార్గాలను అనుసరించాలని విషదీకరించారు. అనంతరం సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. తదనంతరం ఒకరినొకరు ఆలింగణం చేసుకొని బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



హోజివలి దర్గా వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

తాడిపత్రిటౌన్, జూన్ 7 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంతో పాటు మండలంలో శనివారం ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లింలు ఉదయం ఆయా మసీదులు, దర్గాలు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మతగురువులు బక్రీద్ పర్వదిన విశిష్టతను తెలియచేశారు. సహనశీలత, త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ అని తెలియచేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా దర్గాలు, ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలలో ఇద్దరికి గాయాలు



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రవి

ఓబుళదేవరచెరువు, జూన్ 7, ప్రభాతవార్త
మండలంలోని వెంకటాపురం పంచాయితీ పరిధిలోని నల్లగుట్లపల్లి మలుపు వద్ద శనివారం ద్విచక్ర వాహ నం అదుపుతప్పి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైనట్లు స్థానికు లు తెలిపారు. మండలంలోని బండకిందపల్లి గ్రామానికి చెందిన రాము, రవి ఓడీచెరువు నుంచి స్వగ్రామానికి వెళుతుండగా ఉన్నపలంగా ద్విచక్రవాహనం అదుపుతప్పి సమీపంలోని పోదల్లోకి వెళ్లడంతో ఒకరు తీవ్రంగా మరొకరు స్వల్పంగా గాయపడినట్లు, గాయపడ్డ వారిని 108లో కదిరి ప్రభుత్వం అసుపత్రికి తరలిచింనట్లు వారు తెలిపారు.

# సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పుట్లూరు, జూన్ 7 ప్రభాతవార్త
మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన పుట్లూరు నాగేశ్వర్‌రెడ్డికి మంజూరైన 75 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శనివారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ స్థానిక కార్యాలయంలో అందచేశారు. పుట్లూరు నాగేశ్వర్‌రెడ్డి అనారోగ్యం కారణంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. దీంతో ఆయనకు మంజూరైన 75 వేల రూపాయల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు శివరామయ్య వున్నారు.

# షైనింగ్ స్టార్స్ సన్మాన కార్యక్రమానికి ఆరుగురు విద్యార్థులు ఎంపిక

**-9న జిల్లా కేంద్రంలో మెడల్, సర్టిఫికేట్, రూ.20వేలు నగదు అందుకోనున్న విద్యార్థులు**

**ఉరవకొండ, జూన్ 7 ప్రభాతవార్త**
ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతూ 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఉరవకొండ మండలానికి చెందిన ఆరుగురు విద్యార్థులు షైనింగ్ స్టార్స్ సన్మాన కార్యక్రమానికి ఎంపికయ్యారని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివిన 596 మార్కులు సాధించిన ముచ్చుకోట షీజా (బీసీ బీ), గుగ్గిళ్ల ప్రహర్షిత 589 మార్కులు (బీసీ బీ), మోదుపల్లి యామిని 588 మార్కులు (ఓసీ), లక్ష్మి జోషి 588 మార్కులు (ఓసీ), చిన్నముష్టూరులోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో చదివిన గాజుల గాయత్రి వైష్ణవి 582 (ఎస్‌సీ), ఎంజేపీఏపీబీ సీ.డబ్ల్యు,ఆర్ పాఠశాలలో (పెన్నహోబిళం) చదివిన కొర్రా భరత్ నాయక్ 536 మార్కులు (ఎస్టీ) ఎంపికయ్యారన్నారు. వీరికి ఈనెల 9వ తేదీన సోమవారం జిల్లా కేంద్రం అనంతపురంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఈనెల జరిగే కార్యక్రమంలో ఒక్కొక్కరికి ఒక మెడల్, సర్టిఫికేట్, 20వేల రూపాయలు చొప్పున నగదు అందజేస్తారని వివరించారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**పుట్టపర్తి టౌన్, జూన్ 7 ప్రభాతవార్త**
త్యాగానికి గుర్తుగా ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే పండుగల్లో ఒకటైన బక్రీద్ పండుగను శనివారం పుట్టపర్తిలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులంతా కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోలాన మాట్లాడుతూ స్నేహ శీలికి, ధర్మానికి ప్రతీక బక్రీద్ పండుగ అని తెలియజేశారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## బక్రీద్ త్యాగానికి ప్రతీక,....ఏమ్మెల్యే కాలవ

**రాయదుర్గం జూన్ 07, ప్రభాతవార్త**
భక్రీద్ ముస్లిం సోదరుల భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం ఈ పండుగ ఉద్దేశం. దైవభక్తి, త్యాగ నిరతికి బక్రీద్ అద్దం పడుతుంది. దాతృత్వాన్ని మించి మరొకటి లేదనే స్ఫూర్తిని ఈ పండుగ చాటిచెబుతోంది. భక్తి ప్రపత్తులతో జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన రమేష్‌రెడ్డి



రమేష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, జూన్ 7 ప్రభాతవార్త
వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియచేశారు. శనివారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని పలువురు ముస్లిం సోదరులు రమేష్‌రెడ్డి నివాసానికి చేరుకుని ఆయనకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం రమేష్‌రెడ్డి తాడిపత్రి పట్టణ ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా బక్రీద్ శుభాకాంక్షలు తెలియచేశారు.

# సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్‌ను పరామర్శించిన రైతు సంఘం నాయకులు

పుట్లూరు, జూన్ 7 ప్రభాతవార్త
సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్‌ను ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం, రైతు సంఘం నాయకులు శనివారం పరామర్శించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్ హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో మోకాళ్ళశస్త్ర చికిత్స చేయించుకొని అనంతపురంలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.
విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం, రైతు సంఘం నాయకులు ఆయన నివాసానికి వెళ్లి ఆయన ఆర్యోగ పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు, జిల్లా నాయకులు ఎన్.గోపాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల నాయకులు ఏ.చిన్న కుల్లాయప్ప, బాలనరసింహుడు, శివకుమార్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగనాథస్వామికి అభిషేకాలు



శ్రీరంగనాథస్వామిని అలంకరిం చిన దృశ్యం

తాడిపత్రిరూరల్, జూన్ 7 ప్రభాతవార్త
తాడిపత్రి మండలం ఆలూరు కోనలో వెలసిన శ్రీరంగనా థస్వా మికి శనివారం అర్చకులు అభిషే కాలు నిర్వహించి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగ నాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరి ంచారు. అనంతరం స్వామివారికి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించా రు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆం జనేయ స్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమే తుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాం జినేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ బదిలీలు మాన్యువల్‌గా నిర్వహించండి - ఏపిటిఎఫ్



నిరసన చేపడుతున్న ఏపిటిఎఫ్ సంఘం ఉపాధ్యాయులు

యాడికి, జూన్ 7 ప్రభాతవార్త
ఉపాధ్యాయ బదిలీలను మా న్యువల్‌గా నిర్వహించాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎంఆర్‌సి కార్యాలయం ఆవ ౼ణలో శనివారం ఏపిటిఎఫ్ సంఘం సభ్యులు నిరసన చేప ట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ బదిలీలు వెబ్ ద్వారా కాకుండా మాన్యువల్‌గా జరపాలన్నారు. ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా చివరన చేపట్టదలిచిన సెకండరీ గ్రేడ్ ఉపా ధ్యాయుల బదిలీలను మాన్యువల్ ద్వారా చేపడుతామని గతంలో ఉపాధ్యా య సంఘాలతో ఏర్పాటు చేసిన సమా వేశంలో విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారన్నారు. ప్రస్తుతం ఇం దుకు భిన్నంగా వెబ్ కౌన్సిలింగ్ విధానం చేపడతామని చెప్పడాన్ని ఏపిటిఎ ఫ్ సంఘం సభ్యులు తీవ్రంగా ఖండించా రు. ఉపాధ్యాయులను ఎంతో గందరగోళానికి గురిచేసిన వెబ్ కౌన్సి లింగ్ విధానం కాకుండా అధికారులు చెప్పినట్లుగా మాన్యువల్ విధానాన్ని కొనసాగి ంచాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నబిరసూల్, జయరాం౼ండ్డి, కృష్ణమూర్తి, షెక్షావలి, నాగరాజు, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఓబులేసుకోనలో స్వాతినక్షత్రం పూజలు



శ్రీలక్ష్మీనరసింహస్వామి

తాడిపత్రిరూరల్, జూన్ 7 ప్రభాతవార్త
మండలంలోని ఓబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం స్వాతినక్షత్రం పూజలు ఘనంగా నిర్వహిం చన్నారు. స్వామివారి జన్మనక్ష త్రం స్వాతినక్ష త్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు స్వామివారికి సుప్రభాతసేవ, నవకలశ స్నపన, తిరుమంజనసేవ, తోమాలసేవ, సహస్రనామా ర్చానసేవ, మహా నివేదన శాత్తుమొరై, మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగము, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్స వం, ప్రాకారోత్స వం, తదితర పూజా కార్య క్ర౼మాలను శాస్త్రోక్తంగా నిర్వహించను న్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమా న్ని ఏర్పాటు చేయనున్నా రు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోవాలని అర్చకులు, ఆలయ నిర్వాహకులు తెలియచేశారు.

## రైల్వే కమిటి (ఎస్‌సిసి) మెంబర్‌గా నరేష్‌కుమార్



సూతన రైల్వేస్టేషన్ కమిటి సభ్యులు

బుక్కరాయసముద్రం, జూన్ 7 ప్రభాతవార్త
దక్షణమధ్య రైల్వే ఆధ్వర్యం లో ఎంపి అంబికా లక్ష్మినారా యణ ఆదేశా లమేరకు నూతన రైల్వే కమిటి (ఎస్‌సిసి) ని ఎన్నుకోవడం జరిగింది. ఇందు లో బుక్కరాయసముద్రం గ్రా మానికి చెందిన గొట్లూరు నరేష్ కుమార్ తోపా టు కమిటి సభ్య లుగా జయంతి సత్యరామ్, విజ య సాయికుమార్, ఎన్,రవి కిరణ్,బి,రాజశేఖర్‌రెడ్డి, బి,నారా యణరెడ్డి, వి.తిరుపతినాయుడు, నాగశుభ కమిటి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. రైల్వే ఎస్‌సిసి కమిటి సభ్యులుగా ఎన్నుకోవడంతో వారంత ఎంపి అంబికా లక్ష్మినారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు.కమిటి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ల్లో ప్రయాణికుల సౌఖ్యార్యాలను మెరుగు పరచడానికి కృషిచే స్తుంది.ఈ నిరంతర ప్రక్రియలో భాగంగా వివిధ వర్గాల ప్రజలను రైల్వే స్టేషన్ కమిటి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## భక్తిశ్రద్ధలతో ఈద్ అల్ అదా వేడుకలు

ఓబుళదేవరచెరువు, జూన్ 7, ప్రభాతవార్త
మండల కేంద్రం, కొండకమర్ల, టి కుంట్లపల్లి, గాజుకుంటపల్లి, ఇనగళూరు, మల్లాపల్లి తదితర గ్రామాల్లో ముస్లింసోదరులు శనివారం ఈద్ అల్ అదా వేడుకలు భక్తిశ్రద్ధ లతో జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం జంతబలి ఇచ్చి మంసాన్ని కుటుంబ సభ్యులతో పాటు బంధు మిత్రులు, పేదలకు పంచారు. అల్లాపై ఉన్న విశ్వాసాన్ని చాటుతూ త్యాగా లకు మారుపేరుగా ఈ పర్వదినాన్ని ముస్లిం సోదరులు జరుపుకుంటారు

# మార్కెట్ యార్డ్ పాలకమండలి ప్రమాణ స్వీకారానికి తరలిరండి



టిడిపి నాయకుల దృశ్యం

**అమరాపురం జూన్ 7 ప్రభాతవార్త**
మడకశిర మార్కెట్ యార్డ్ పాలకమండలి ప్రమాణ స్వీకారానికి ఈనెల 9వ తేదీ సోమవారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల సమక్షంలో ఏర్పాటు చేసినట్లు కావున అమరాపురం మండల టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి తెలిపారు. అమరాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్య నాయకులు మాజీ జెడ్పిటిసి నరసింహా మూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, పార్లమెంట్ తెలుగువత ఉపాధ్యక్షుడు రఘు, నూతన మార్కెట్ యాడ్ డైరెక్టర్లు గౌడనకుంట విరుపాక్ష, అమరాపురం ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి రత్నశ్రీ చంద్రశేఖర్ గుప్తా, టిడిపి యువ నాయకుడు శివకుమార్, నాగోనపల్లి మంజునాథ్, రవి, సెకునప్ప తదితర నాయకులతో నూతన మార్కెట్ చైర్మన్ గురుమూర్తి, దాసిరెడ్డి, మారుతి, రామకృష్ణ తదితరులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ప్రమాణ స్వీకారానికి తరలిరావాలని కోరారు.

# మాజీ ఎంపీ పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ఎంపీపీ ఈరన్న



పాదయాత్రలో అమరాపురం నాయకులు దృశ్యం

**అమరాపురం జూన్ 7 ప్రభాతవార్త**
ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, నిరుపేదలకు ఇల్లు వంటి అనేక రకాల కనీస సౌకర్యాలను కల్పించి వెనుకబడిన ప్రజలను జిల్లాను అభివృద్ధి చెందే దిశగా బాటలు వేసిన ఆర్డిటి సంస్థ యొక్క ఎఫ్ సి ఆర్ ఎ ను పునరుద్ధరించాలని అనంతపురం మాజీ ఎంపీ వైఎస్ఆర్సీపి పొలిటికల్ అడ్వైజరి కమిటి సభ్యులు కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్రకు అమరాపురం ఎంపీపీ కెంకెర ఈరన్న, వైస్ ఎంపీపీ వీజీ కృష్ణమూర్తి , హలుకూరు రామమూర్తి, గంగన్న తదితరులు సంఘీభావం తెలిపారు.శెట్టూరు మండలం యాటకల్లు దగ్గర పాదయాత్రలో మాజీ ఎంపీని కలిసి నిరుపేదలకు సేవ చేసే ఆర్డిటి సంస్థను కాపాడడానికి మాజీ ఎంపీ చేస్తున్న పాదయాత్రకు మద్దతు తెలపడంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థను రక్షించడానికి కృషి చేయాలని ఎంపీపీ డిమాండ్ చేశారు.

## ఉచిత ఆరోగ్య శిబిరం



వైద్య చికిత్సలు నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం జూన్ 7 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని హెచ్.పీ గ్యాస్ ఆఫీస్ పక్కనే ఉన్న మారుతి క్లినిక్ వారిచే ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓం మెడికల్స్ యజమాని హనుమంతరాయ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య ఆరోగ్య సేవలను అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని అనుభవమైన డాక్టర్లచే నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శనివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 3:00 వరకు ఆస్తమా ,సిఓపిడి, శ్వాసకోశ సంబంధించిన వ్యాధులకు మరియు బిపి ,షుగర్ వంటి వ్యాధులకు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని డాక్టర్ యశ్వంత్ టి ఎల్ మరియు డాక్టర్ పాలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఇంటి నుండి పారిపోయిన విద్యార్థి

**- వెతికి తండ్రికి అప్పగించిన టూటౌన్ పోలీసులు**



తప్పిపోయిన రాజును తండ్రికి అప్పగిస్తున్న టూటౌన్ సీఐ రెడ్డప్ప

**ధర్మవరం, జూన్ 7 ప్రభాతవార్త**
పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన నారాయణస్వామి కుమారుడు రాజు శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి రాలేదని తండ్రి నారాయణస్వామి టూటౌన్ పోలీసులకు పిర్యాదుచేశారు. ఈ మేరకు కేసు కూడా నమోదు చేశారు. రాజు ఎంసెట్లో ర్యాంక్ రాలేదని తల్లిదండ్రులు మందలించారు. ఈక్రమంలో శుక్రవారం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అయితే శనివారం టీచర్స్ కాలనీలో బంధువుల ఇంటిలో ఉన్నట్టు సమాచారం రావడంతో ఆ విద్యార్థి రాజును పోలీసులు పిలిచుకుని వచ్చి అతడి తండ్రి నారాయణస్వామికి సీఐరెడ్డప్ప అప్పగించారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**అగళి, జూన్ 7 ప్రభాతవార్త**
ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు స్నానం ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ఈద్గా మైదానంలో రామాపురం వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ఈ బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు నిదర్శనమన్నారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**అమరాపురం జూన్ 7 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన అమరాపురం నందు ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు మసీదుల నుండి ముతవల్లిలు మత పెద్దల సమక్షంలో ర్యాలీగా ఈద్గా మైదానం వరకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సోదరులు ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఇషాక్ బాషా, ఏఎస్ఐ రామాంజనేయులు, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

04ATP07_04ATP07.qxd 07-06-2025 PM 11:19 Page 1



## నన్ను నడిపించిన నాన్నను ఎప్పటికీ మరువలేను

**- తన తండ్రి కొండన్న జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- కొండన్న ఘాట్ వద్ద ఘనంగా నివాళులు... అన్నదాన కార్యక్రమం**

రామగిరి, జూన్ 7 ప్రభాతవార్త
నా చేయిపట్టుకుని నడిపించి.. నా జీవన ప్రయాణంలో ఎన్నో కష్టాల్లో తోడున్న నా తండ్రి ధర్మవరపు కొండన్నను ఎప్పటికీ మరువలేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో కొండన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా తన తల్లి, సోదరుడు, ఇతర కుటుంబసభ్యులతో కలిసి కొండన్న ఘాట్ వద్ద పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం అక్కడే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తన తండ్రితో ఉన్న అనుబంధం గురించి నెమరువేసుకున్నారు. ఒకప్పుడు చేయి పట్టి బడికి పంపించి.. పెళ్లి చేసి, భర్త మరణంతో దుఃఖసాగరంలో ఉన్నప్పుడు చేయి పట్టి నిలబెట్టి.. అనుక్షణం నా వెంట ఉన్న వ్యక్తి నా తండ్రి అన్నారు. నా కష్ట సుఖాల్లో ఎప్పుడూ తోడుగా ఉన్నారన్నారు. తండ్రి మరణం అందరిబిడ్డల్లాగే నాకు కూడా తీరని లోటని.. ఆయన్ని ఎప్పటికీ మరువలేనని ఎమ్మెల్యే సునీత అన్నారు.




ఎమ్మెల్యే పరిటాల సునీత తండ్రి కొండన్న ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం పనులను వేగంగా పూర్తి చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

అనంతపురం కలెక్టరేట్, జూన్ 7 ప్రభాతవార్త
ఈనెల 10వ తేదీన ప్రారంభమయ్యే రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం నగరంలోని జెఎన్‌టియు అడ్మిన్ బిల్డింగ్‌లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్టణం నుండి వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 10వతేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభిం చనున్నారన్నారు. జెఎన్‌టియు అడ్మిన్ బిల్డింగ్‌లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం పనులను వేగంగా పూర్తి చేయాల న్నారు. ఇందుకోసం అవసరమైన మనుషులను నియమించాలన్నారు. భవనం ముందు భాగంలో గార్డెన్ ఏర్పాటు కోసం ప్రణాళిక వుండాలని, గార్డెన్‌ను అందంగా తయారు చేయాలని, లైటింగ్ బాగుండాలని, కింది భాగంలో క్లీనింగ్, పాలిషింగ్ చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మైక్ ఫెసిలిటీతో పాటు బ్యాక్ గ్రౌండ్ కూడా బాగా ఉండాలని కలెక్టర్ సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఇ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రతాప్‌రెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఆర్అండ్‌బి డిఇలు బాల కాటమయ్య, పద్మనాభరెడ్డి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, తహశీల్దార్ హరికుమార్, ఏఇలు కోటేశ్వర్‌రెడ్డి, వై.కావ్య, ఎం.కా వ్య, కాంట్రాక్టర్లు, హార్టికల్చర్ అధికారి పల్లవి, తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

## ఘనంగా ఈద్‌ఉల్‌అధా బక్రీద్ పర్వదినం

అనంతపురం, జూన్ 7 ప్రభాతవార్త బ్యూరో
ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఘనంగా ఈదుల్ అదా బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈ బక్రీద్ పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థన స్థలాలైన ఈద్గాల వద్ద, మసీదుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఈ పర్వదినం ప్రత్యేకతను వివరించారు. త్యాగానికి ప్రత్యేకగా ఎందుకు బక్రీద్ పర్వదినాన్ని నిర్వహిస్తారన్నది వివరించారు. ముస్లిం సోదరులు చిన్నా పెద్ద అన్న తేడా లేకుండా ప్రత్యేకంగా ఈద్గాల వద్దకు, మసీదుల వద్దకు చేరుకుని ఈ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఒకరికొకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుకొని ఈ పర్వదినాన్ని నిర్వహించారు. అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ వద్ద ఉన్నటువంటి ప్రధాన ఈద్గా మైదానంతో పాటు, హెచ్ఎల్‌సి కాలనీ సమీపంలోనూ, పిల్లిగుండ్ల కాలనీ వద్ద ఉన్న యుద్ధమైధానాల్లో బక్రీద్ పర్వదిన ప్రార్థన నిర్వహించారు. అలాగే అనంతపురం నగరంలోని మసీదులలో కూడా పెద్ద ఎత్తున ఈ ప్రాంతంలో నిర్వహించారు. రాయదుర్గం కళ్యాణదుర్గం ఉరవకొండ గుంతకల్, హిందూపురం, కదిరి, ధర్మవరం, తదితర ప్రాంతాల్లో జిల్లా వ్యాప్తంగా ఈ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు.




ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

## డిపిఒ ఆధ్వర్యంలో పలు మండలాల్లో యోగాంధ్ర కార్యక్రమం

అనంతపురం కలెక్టరేట్, జూన్ 7 ప్రభాతవార్త
జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు ఆధ్వర్యంలో శనివారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అనంతపురం రూరల్ మండలం బుక్కరాయసముద్రం, రాప్తాడు, కూడేరు మండలాల్లో ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎంపిడిఒలు, ,డిప్యూటి ఎంపిడిఒలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. యోగ చేయడం ప్రతిరోజు మన దినచర్యలో భాగంగా అలవాటు చేసుకోవాలని యోగా చేయడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని, మానసిక ఉల్లాసం కలుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు, ఈషా ఫౌండేషన్ వారు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో ఈషా ఫౌండేషన్ వారిని అభినందిస్తూ యోగా కార్యక్రమంలో పాల్గొన్నందుకు జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు ధన్యవాదాలు తెలియచేశారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ నిర్వహించుకున్న ముస్లిం సోదరులు

**- బక్రీద్ వేళ జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు - జిల్లా ఎస్పి పి.జగదీష్**

అనంతపురం కలెక్టరేట్, జూన్ 7 ప్రభాతవార్త
బక్రీద్ పండుగను పురస్కరించుకుని జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు శనివారం పటిష్ట బందోబస్తు నిర్వహించారు. మసీదులు, ప్రార్థనా స్థలాలు, ఆయా పరిసరాల్లో పోలీసులు నిఘా పెంచారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఆయా పరిసరాల్లో సంచరించకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. బక్రీద్ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా వుండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుని ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఎస్పి ఆదేశాల మేరకు ట్రాఫిక్‌ను సులభతరం చేశారు.



ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న పోలీసులు

## బిజెపి ఆధ్వర్యంలో జూన్ 10 నుండి 25వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 7 ప్రభాతవార్త
ఈ నెల 9వతేదీ నాటికి కేంద్ర ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజల వద్దకు చేర్చడం, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలు అధిక సంఖ్యలో ప్రజలకు అందించడం మరియు సేవా సుపరిపాలన పేదల సంక్షేమం మరియు వికసిత్ భారత్ ఆధారంగా కార్యక్రమాల నిర్వాహణ జిల్లా స్థాయి కార్యశాలి బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి, పూర్వ జిల్లా అధ్యక్షులు సంది. రెడ్డి శ్రీనివాసులు, అంకాల్ రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూపిఏ మరియు ఎన్‌డిఏ ప్రభుత్వాల పనితీరుల తులనాత్మక విశ్లేషణ, వికసిత్ భారత్-2047 అమృతకాలం దిశగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం యొక్క కృషిని ప్రచారం చేయడానికి బిజెపి ప్రభుత్వం యొక్క విధానాలు మరియు విజయాల పట్ల అవగాహన పెంచడానికి బిజెపి ఈ నెల 10 నుండి 25వ తేదీ వరకు అనేక కార్యక్ర మాలు చేపట్టాలని పిలుపునిచ్చిందన్నారు. ఇందులో భాగంగా 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ సంకల్ప సహకారం జిల్లాలో మేధావులతో ఒక సదస్సు కార్యక్రమం, జూన్ 13,14,15 తేదీల్లో వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించి ఆ సభలో వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయించాలని, జూన్ 15 నుండి 20 తేదీ వరకు ఇంటింటా ప్రచారం చేయాలని, జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాజకీయాలకతీతంగా యోగా దినోత్సవ వేడుకలు ప్రతి మండలంలో నిర్వహించాలని, జూన్ 23వ తేదీ డాక్టర్ శ్యామ్ ప్రసాద్‌ముఖర్జీ బలిదాన దివాస్ సందర్భంగా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వ ర్‌రెడ్డి, చిరంజీవిరెడ్డి, రత్నమయ్య, లలిత్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు అశోక్‌రెడ్డి, ఆదినారాయణ, మల్లారెడ్డి, విశ్వనాథ్, జగన్మోహన్, జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

## త్రాగునీటి కోసం రోడ్ ఎక్కిన మహిళలు...

**- అనంతపురం బళ్ళారి రోడ్ జాతీయ రహదారిపై రాస్తారోకో**

కూడేరు, జూన్ 7 ప్రభాతవార్త
మండలం పరిధిలోని ఉదిరిపికొండ గ్రామంలో గత 20 రోజులుగా త్రాగునీటి కోసం మహిళలు ప్రజలు తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యారు. త్రాగునీటి సమస్య ఎక్కువ కావడంతో అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంటే మహిళలు తీవ్ర ఆవేదానికి గురై జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో బిఎస్ఎన్ఎల్ వ్యక్తం చేసి రాస్తారోకా చేశారు. కిలోమీటర్ల మేర వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని మహిళలు డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న కూడేరు పోలీసులు హుటాహుటిన సిఐ రాజు తమ సిబ్బందిని అక్కడికి పంపించి ప్రజలతో మాట్లాడి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ అధికారులతో మాట్లాడి నీటి సమస్యను త్వరలో తీరుస్తామని అధికారులు తెలియజేయడంతో ప్రజలు మహిళలు శాంతించారు. కూడేరు పోలీసులు ద్వారా ఆయననీటి సమస్య తీరుతుందేమో అని ప్రజలు ఆశగా రాస్తారోకో కార్యక్రమాన్ని విరమించారు.



ఖాళీ బిందెలతో మహిళలు రాస్తారోకో చేస్తున్న దృశ్యం..



మహిళలతో మాట్లాడుతున్న కూడేరు పోలీసులు

## ఈ నెల 11న శింగనమల నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జూన్ 7 ప్రభాతవార్త
ఈ నెల 11న శింగనమల నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. దాదాపు 50పైగా నేషనల్, మల్టీ నేషనల్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఆమె తెలి పారు. శనివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ జూన్ 11న ఏపిఎంఎస్ డబ్ల్యూఆర్ఎస్ ఫర్ గర్ల్స్ కొర్రపాడు గ్రామం బుక్కరాయ సముద్రం మండలం శింగనమల నియోజకవర్గం అనంతపురం జిల్లా వేదికగా జాబ్ మేళా జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళా ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, సీడప్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, 50కిపైగా నేషనల్, మల్టీనేషనల్ కంపెనీలు పాల్గొంటాయని, ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాబ్ మేళా ఉంటుందన్నారు. 10వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ, బిటెక్, పిజి చదివిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని పొందవచ్చు ని, ఉమ్మడి అనంతపురం జిల్లా, హైదరా బాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి ప్రముఖ కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొంటాయన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సూచిం చారు. జాబ్ మేళాలో పాల్గొనే అభ్య ర్థులు వెబ్‌సైట్‌లో ముందుగా రిజిస్ట్రేషన్ అయి, ప్రొఫైల్ లాగిన్ అయి అడ్మిట్‌కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాల కోసం 9010039901, 8341366022, 9490682810లో సంప్రదించాలన్నారు.



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

## బాలికపై అత్యాచారం చేసిన నిందితులపై ఫోక్సో కేసు నమోదు చేసి వారిని ఉరితీయాలి

**- బాలిక కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా 10 ఎకరాల వ్యవసాయ భూమి కేటాయించాలి**

**- కూటమి ప్రభుత్వంలో దళిత, గిరిజనులకు రక్షణ కరువు జివివి రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్**

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త
రామగిరి మండలం ఏడు గుర్రాల పల్లి గ్రామంలో దళిత మైనర్ బాలికపై 14 మంది యువకులు అత్యాచారం చేసి గర్భవతి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం విద్యుత్ నగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తండ్రి లేడని ఆసరా, తల్లికి మతిస్థిమితం అనే ధైర్యం బాలిక అమాయకత్వం వీటిని అన్నిటిని ఆసరా చేసుకుని ఆ గ్రామంలోని పదుల సంఖ్యలో యువకులు ఆ పసివాళిక పట్ల ప్రవర్తించిన తీరు హేయమైన చర్య అని దాదాపు రెండు సంవత్సరాలుగా మైనర్ బాలికపై బలవంతపు అత్యాచారం చేయడానికి బట్టి చూస్తే నిందితులంతా పథకం ప్రకారమే చేయడం జరిగిందని తెలుస్తుంది. రాష్ట్ర దళిత మహిళ హోం మంత్రి కూడా మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ముఖ్యంగా దళిత గిరిజ నులు ఓట్లతో అఖండ మెజార్టీతో గెలిచినటు వంటి ఫోటో ప్రభుత్వం తక్షణం ఇటువంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా నిందితుల్ని అరెస్టు చేసి ఉరిశిక్ష పడే విధంగా చూడాలని లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి వీరి పట్ల తగిన శాస్తి చెప్పాల్సి ఉంటుందని ఆయన తెలియజేశారు.




జివివి రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్

## విద్యార్థి మిత్ర కిట్లు ప్రతి విద్యార్థికి అందాలి - సీఎస్సి జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను ప్రతి విద్యార్థికి అందేలా చూడాలని సీఎస్సి జాయింట్ డైరెక్టర్, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నోడల్ అధికారి సుబ్బారావు మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ పరిశీలన కోసం శనివారం ఆయన జిల్లాలో పర్యటించారు. సీఎస్సి జాయింట్ డైరెక్టర్ సుబ్బారావుతో పాటు అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శైలజ అనంతపురం, బుక్కరాయ సముద్రం, శింగనమల మండలాల్లోని స్టాక్ పాయింట్లతో పాటు పలు పాఠశాలలను పరిశీలించారు.
ఇందులో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బూట్లు, సాక్సులు, డిక్షనరీలు, బ్యాగులు, బెల్ట్‌లు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉండా లనే ఉద్దేశంతో విద్యార్థుల సౌల భ్యం కోసం ఈ విద్యా సంవత్సరం ఎంతో నాణ్యత గల కిట్లను పంపిణీ చేస్తోందని చెప్పారు. విద్యార్థి మిత్ర కిట్ల పంపి ణీలో ఎటువంటి పొరపాట్లు లేకుం డా ఖచ్చితమైన సమయానికి అంటే జూన్ 12వ తేదీన విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఏఎంవో వేణుగోపాల్, ఏపీవో నారాయణస్వామి పాల్గొన్నారు.



కిట్లను పరిశీలిస్తున్న దృశ్యం

## ఎస్‌జిటిల కౌన్సిలింగ్ మ్యాన్యువల్ గానే జరపాలి

**- ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక**

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త
ఉపాధ్యాయసంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా లోని ఉపాధ్యాయసంఘాల ఐక్య వేదిక నాయకులందరు జిల్లా విద్యా శాఖ అధికారిగారిని శారదా మున్సిపల్ హై స్కూల్ నందు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎస్‌జిటిలకు ప్రభుత్వం హామీ మేరకు కౌన్సిలింగ్ మాన్యు వల్ గానే జరపాలి, ప్రమోషన్ వేకెన్సీలను తరువాతి వారితో ఫిల్ అప్ చేయాలి, ఎస్‌జిటిల గ్రీవెన్సెస్ పరిష్కారం చేసిన తరువాత కౌన్సిలింగ్ జర పాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐక్య వేదిక నాయ కులు వైఎస్ఆర్‌టిఎ ఎస్.నాగిరెడ్డి, ఎపిపిటిఎ గోపాల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, తిమ్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పిఆర్‌టియు శ్రీనివాస్ నాయక్, ప్రసాద్ రెడ్డి, ఎపిటిఎఫ్ 1938విశ్వనాథ్ రెడ్డి, గోవిందరాజులు, లింగామయ్యా యుటిఎఫ్, రమణారెడ్డి, రామాంజి నేయులు, ఎస్‌టియు, ఎపియుఎస్ ఎర్రిస్వామి, ఎపిటిఎఫ్ సూర్య నారాయణ. శ్రీనివాసులు, శివానంద్‌రెడ్డి, శివయ్య, రవీంద్ర నాయక్, జయరాం నాయక్, రామాంజి నేయులు, మర్రిస్వామి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న ఐక్య సంఘాల ఉపాధ్యాయ నేతలు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జూన్ 7 ప్రభాతవార్త
జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యా ంపు కార్యాలయంలో శనివా రం నియోకవర్గ పరిధిలోని వివిధ సంఘటనల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ 9,37,003 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ ఆపద కాలంలో పేదలకు ఒక వరంలా ఆదుకుంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్ర మం లో నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులు పాల్గొన్నారు

## ఎస్ఆర్ జూనియర్ కాలేజీలు ప్రభంజనం

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త
శనివారం వెలువడిన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ఎస్ఆర్ జూనియర్ కాలేజీలు ప్రభంజనం సృష్టించాయి. అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఎన్.వరదారెడ్డి, డైరెక్టర్స్ ఎన్.సంతోష్‌రెడ్డి, ఎన్.మధుకర్‌రెడ్డి మంచి ఫలితాలు సాధించిన విద్యా ర్థులను అభినందించారు.
ఈ కార్యక్రమంలో అనంతపురం జోనల్ ఇన్‌చార్జ్, డీన్ ఎం.శివకుమార్‌సార్, కె.రాధకృష్ణని ప్రశంశలతో కొనియాడారు. జిఇంద్రాని 446/470, బి.రాహుల్ యాదవ్ 466/470, కె.రేవతి 466/470, ఇ.ఆకాష్‌రెడ్డి 465 మార్కులు సాధించారు. కార్యక్రమంలో ఎజిఎంసి జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.భవాని, కె.జగదీష్‌బాబు పాల్గొన్నారు.




విజయ సంకేతాన్ని చూపుతున్న ఇంటర్ విద్యార్థులు

## వివాహ వేడుకకు హాజరైన వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, జూన్ 7 ప్రభాతవార్త
మండల పరిధిలోని చిన్న జలాల పురం గ్రామానికి చెందిన పట్నం భాస్కర్ వివాహ వేడుకకు శనివారం వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డి, మాజీ డిసి ఎంఎస్ డైరెక్టర్ బొమ్మనశ్రీరామిరెడ్డి, వైఎస్ఆర్ సిపి నేతలు శ్రీకాం త్‌రెడ్డి, రమణా రెడ్డి, తిరుపతయ్య, వీరాంజినేయులు, కుళ్లయ్య, లక్ష్మిరంగయ్య, అంజి, నరేష్, సురేష్, రామసుబ్బయ్య, వి.సురే ష్, దాసరి వెంకటరమణ, ఆదిరెడ్డి, రామకృష్ణరెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వధువరులను ఆశీర్వదిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

## విజయం సాధించిన అనంత జట్టుఅండర్ 23 వన్డే అనంతపూర్ ఛాంపియన్స్

అనంతపురం క్లాక్ టవర్, జూన్ 7, ప్రభాతవార్త : వైయస్సార్ కడప స్టేడియం నందు జరిగిన ఫైనల్ మ్యాచ్లో అనంతపురం విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కడప జట్టు 35.2 ఓవర్లకు 10 వికెట్లు కోల్పోయి 151 పరుగులు సాధించారు. కడప బ్యాటర్లు వాసుదేవరాజు 36 పరుగులు, అయూబ్ 52 పరుగులు సాధించారు. అనంతపురం బౌలర్లో ఎం దీపక్ 4 వికెట్లు, మల్లికార్జున 3 వికెట్లు, కామెల్ 3 వికెట్లు తీశారు. అనంతపురం జట్టు 22. 2 ఓవర్లలో 155 చేశారు. అర్జున్ టెండూల్కర్ 30 బంతుల్లో 78 పరుగులు, వీరారెడ్డి 34 పరుగులు, జయంత్ కృష్ణ 19 పరుగులు చేశారు. అనంతపురం జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.



## భక్తి శ్రద్దలతో బక్రీద్‌ప్రార్థనలు



ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు



శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లిం సోదరులు

కదిరి, జూన్ 7 ప్రభాతవార్త
త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను ముస్లింసోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక ఈద్గా మైదానంలో ప్రార్థనలతో కలకలలాడింది. ముస్లిం సోదరులు ఉదయం నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలో ప్రత్యేక ప్రార్తనలు చేయడంతో సందడి వాతావరణం నెలకొంది. ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ఒకరినొకరు పలకరించుకుంటూ ఈద్ ముభారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మత పెద్దలు బక్రీద్ పండుగ విశిష్టతను, మహ్మద్ ప్రవక్త సందేశాన్ని వివరించారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మౌలానా, సమీవుల్లా, మౌలానా హబీబుర్ రహమాన్, మాజీ ఎంపి కర్లల్ నిజాం, తెలుగుదేశం పార్టీ నాయకులు కెఎస్‌బాహుద్దీన్, బాబయ్య, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ఈద్గా కమిటీ సభ్యులు నజీర్, అబ్దుల్ రఫ్, రెడ్డిపల్లి అబ్దుల్ అలీఖాన్, మగ్బుల్ అలీఖాన్, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ శవం లభ్యం

కూడేరు, జూన్ 7 ప్రభాతవార్త
కూడేరు మండలం పరిధిలోని ఎన్.సి.సి క్యాంపు కార్యాలయం ప్రక్కన గుర్తుతెలియని మహిళ శవం కనుగొన్నారు. అక్కడ రైతు బహిర్గ భూమికి వెళ్ళుచుండగా చెట్లు దాపున మహిళ శవం ఆయన కంటపడడంతో ఈ సమాచారమును కూడేరు పోలీసులకు అందజేశారు. సమాచారం అందుకున్న కూడేరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మహిళ శవమును పరిశీలించి పోస్టుమార్టం కొరకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఆమె అక్కడ మరణించి దాదాపు 5 రోజులు అవుతుందని అంచనా వేశారు.మహిళను గుర్తించిన వారు కూడేరు పోలీసులకు క్రింద నెంబర్ 9440796814కు సమాచారం అందించవలసిందిగా సిఐ రాజు, ఏఎస్ఐ రామానాయుడు తెలియజేశారు.



గుర్తు తెలియని మహిళ మృతదేహం

## గుర్తింపు లేని పాఠశాలల పట్ల విద్యార్థుల తల్లి దండ్రులు అప్రమత్తంగా ఉండాలి

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త
గుర్తింపు లేని పాఠశాలల పట్ల విద్యార్థుల తల్లి దండ్రులు అప్రమత్తంగా ఉండాలని డిఇఓ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున విద్యా సంస్థలలో విద్యార్థులను చేర్పించే సమయంలో పాఠశాల గుర్తింపు, మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, భద్రత, ప్రభుత్వ నిబంధనలు విషయంలో రాజీ లేకుండా పాఠశాలలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.